స్త్రీ వాద సిద్ధాంత వికాసం

# కుటుంబ వ్యవస్థ

## మార్క్సిజం - ఫెమినిజం

ఓల్గా

# కుటుంబ వ్యవస్థ
# మార్క్సిజం - ఫెమినిజం

స్త్రీ వాద సిద్ధాంత వికాసం


## ఓల్గా



స్వేచ్ఛ ప్రచురణలు

హైదరాబాద్

# KUTUMBA VYAVASTHA
# MARXISM, FEMINISM

Essays on Feminist theory

**VOLGA**

ప్రథమ ముద్రణ : సెప్టెంబర్, 2004
రెండవ ముద్రణ : మార్చి, 2010

డిజైన్, బుక్‌మేకింగ్ : జుగాష్‌విలి
డి.టి.పి. : సౌమ్య గ్రాఫిక్స్
ముద్రణ : కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాద్

ప్రతులకు
నవోదయ బుక్‌హౌస్, కాచిగూడ, హైదరాబాద్
విశాలాంధ్ర బుక్‌హౌస్, అన్ని బ్రాంచీలు
ప్రజాశక్తి బుక్‌హౌస్, అన్ని బ్రాంచీలు

**వెల : రూ. 35/-**

## విషయ సూచిక

- కుటుంబ వ్యవస్థ – మార్క్సిజం 7
- స్త్రీవాద దృక్పథం నుండి పునాది – ఉపరితలం 31
- కుటుంబ హింస – సామాజిక నేపథ్యం 43
- ఫెమినిస్టు అవగాహన 53

# కుటుంబ వ్యవస్థ - మార్క్సిజం

ఈనాటి కుటుంబం పితృస్వామిక కుటుంబం. కుటుంబంలో పురుషుడు సర్వ అధికారాలూ కలిగి వుండి స్త్రీలపై పిల్లలపై పెత్తనం చేస్తున్నపుడూ, స్త్రీల శ్రమనూ, లైంగికత్వాన్నీ, సంతానోత్పత్తి శక్తినీ కంట్రోలు చేస్తున్నపుడూ, ఆ కుటుంబంలోని సభ్యులు కుటుంబ పెద్ద అయిన పురుషుడి ద్వారా గుర్తింపబడుతున్నపుడూ, దానిని పితృస్వామిక కుటుంబం అంటారు. ఈ కుటుంబ వ్యవస్థలోని సకల సంబంధాలలోనూ పురుషాధిపత్యం వుంటుంది. స్త్రీలపై, పురుషుల పెత్తనమే ఈ కుటుంబ వ్యవస్థకు ప్రధానమైన ఆధారం. ఈ పితృస్వామిక కుటుంబం మొత్తం సామాజిక విధానానికి అద్దం పడుతుంది. మొత్తం సామాజిక విధానంతో సంబంధం కలిగి వుంటుంది.

పురుషాధిపత్య సమాజంలో స్త్రీలకు పౌరసత్వమే ఉండదు. సమాజ పరిణామక్రమాన్ని పరిశీలించితే స్త్రీలు పౌరులుగాలేని దశ మొన్న మొన్నటి వరకూ ప్రపంచమంతటా వుంది. చట్ట ప్రకారం స్త్రీలకు పౌరసత్వం యిచ్చిన సమాజాల్లో కూడా స్త్రీలు తమ కుటుంబాల చేత పాలింపబడుతున్నారు. వారికి ప్రభుత్వంతో నేరుగా సంబంధాలు వుండటం లేదు. కుటుంబానికి తండ్రి అధిపతి అనీ, ప్రజలకు రాజు అధిపతి అనీ, స్త్రీ తన భర్తకూ, ప్రజలు (పురుషులు) రాజుకూ లోబడి వుండాలని

ప్రపంచంలోని మతాలన్నీ ఘోషిస్తున్నాయి. మతాతీతమైన నేటి రాజ్యాంగాలు కూడా ఆ పద్ధతినే ఆమోదించి అనుసరిస్తున్నాయి. జనాభా లెక్కల సేకరణలో, అప్లికేషను ఫారాలలో కుటుంబ యజమానిగా తండ్రిని మాత్రమే గుర్తిస్తున్నాయి.

ఈ పురుషాధిపత్య సమాజంలో కుటుంబానికున్న ముఖ్యమైన విధి పిల్లలను సంఘ జీవులుగా తయారుచెయ్యటం. అంటే ఈ సంఘం యొక్క ధర్మాలనూ, విధులనూ, చట్టాలనూ పిల్లలకు పరిచయం చేసి సంఘంలో వారికొక గుర్తింపు నివ్వటం. ఐతే ఈ సంఘంలోని సకలధర్మాలూ, నీతులూ, చట్టాలూ పురుషాధిపత్యానికి అనుకూలంగానే ఉంటాయి. ఈ పురుషాధిపత్య సమాజంలో యిమిడిపోయే వారుగా, ఆ సమాజాన్ని కొనసాగించే వారిగా పిల్లలను తయారు చేయటమే ఈ పితృస్వామిక కుటుంబాల ప్రధాన కర్తవ్యం. ఈ రకమైన కుటుంబ వ్యవస్థవలనా, సామాజిక వ్యవస్థవలనా స్త్రీ పురుషుల మధ్యా, పెద్దలకూ పిల్లలకూ మధ్యా అనేక వైరుధ్యాలు అభివృద్ధి చెందుతున్నాయి. స్త్రీలపై పురుషుల పెత్తనం వల్ల స్త్రీల జీవితాలు దుర్భరంగా వుంటున్నాయి.

మానవ సమాజం అనేక రకాలుగా మారుతూ వచ్చింది. అనేక రకాల సమాజాలు పుట్టి పెరిగి నశించుతూ వస్తున్నాయి. ఏ సమాజంలో ఈ కుటుంబ వ్యవస్థ ఎలా వుంది? దీనిలోని కీలకాంశమైన పురుష పెత్తనం, స్త్రీల అణచివేత అనేది ప్రతి సమాజంలోనూ వుందా? ఏ సమాజం లోనైనా కుటుంబంలోని వ్యక్తులందరూ సమానావకాశాలతో స్వేచ్ఛగా ఉన్నారా? ఏ సమాజంలోనైనా కుటుంబంలోస్త్రీ స్థానం మారిందా? ఆదిమ కమ్యూనిస్టు సమాజం, బానిస సమాజం, భూస్వామ్య సమాజం, పెట్టుబడిదారీ సమాజం, సోషలిస్టు సమాజం - యివి యిప్పటి వరకూ మనకు పరిచయమైన సమాజాలు. వీటిలో ఆదిమ కమ్యూనిస్టు సమాజం గురించి పూర్తి వివరాలు తెలియకపోయినా ఆనాడు స్త్రీ పురుషులు సమానంగా వున్నారని తెలుస్తోంది. ఐతే ఆనాడు ఈనాడున్న కుటుంబ వ్యవస్థ లేదు. ఆ ఒక్క సమాజం మినహాయిస్తే మిగిలిన సమాజాలలో మిగతా మానవ సంబంధాలూ, ఉత్పత్తి సంబంధాలూ ఏ రూపంలో వున్నప్పటికీ స్త్రీ సంపూర్ణ వ్యక్తిగా పౌరునిగా లేదు. స్త్రీల అణచివేతను దృష్టిలో పెట్టుకుని చూస్తే ఈ అన్ని రకాల సమాజాలూ ఒకే రకమైన సమాజంగా మనకు కనపడతాయి. అదే పితృస్వామ్య సమాజం.

మొత్తం మానచరిత్ర అంతా పురుషుల చరిత్రగానే మనకు కనపడుతుంది. ఈ మానవ సమాజ నిర్మాణం అంతా పురుషులచేత పురుషుల కొరకు నిర్మించబడినదే. జంతు దశ నుండి బైటపడిన తరువాత అభివృద్ధి చెందిన మానవ కార్యక్రమాలన్నీ పురుషులకే పరిమితమయ్యాయి. స్త్రీలు మానవులుగా జీవించాలంటే పౌరులుగా ఎదగాలంటే ఈ అసమానతలను రూపుమాపాలి. ఈ కుటుంబ వ్యవస్థని మార్చాలి. అప్పుడు కానీ స్త్రీల జీవితాలూ, పిల్లల జీవితాలూ వికసించవు. అప్పుడుగాని స్త్రీలు సంపూర్ణ మానవులుగా, పౌరులుగా జీవించరు.



కుటుంబ వ్యవస్థనీ సామాజిక వ్యవస్థనీ మార్చాలి అనే ఆలోచన రాగానే మార్క్సిజం వైపు మన దృష్టి పోక తప్పదు. ఎందుకంటే మార్క్సిజం సమాజాన్ని మార్చటమే ప్రధానాశయం గా కలిగిన తత్వశాస్త్రం.

## 2

మార్క్సిజం అంటే ప్రకృతినీ సమాజాన్నీ గతతార్కిక భౌతికవాద దృష్టితో పరిశీలించటం. గతి తర్కం యొక్క ప్రధానమైన సూత్రాలు కొన్ని వున్నాయి. ప్రకృతి అనేక విడివిడి విషయాలా, వస్తువులా సముదాయం కాదనీ ప్రతి విషయమూ, ప్రతి వస్తువూ మిగిలిన వాటిపై ఆధారపడి వుంటుందనే విషయాన్ని గతితర్కం చెబుతుంది. ప్రకృతి ఎప్పుడూ చలిస్తూ, మార్పుచెందుతూ, పుడుతూ, వృద్ధిచెందుతూ, నశిస్తూ వుంటుందని గతితర్కం చెబుతుంది. ప్రకృతిలోని అన్ని వస్తువులలోనూ, విషయాలలోనూ, అంతరంగిక వైరుధ్యాలుంటాయనీ, అన్నిటిలోనూ రెండు విరుద్ధ అంశాలుంటాయనీ, ఒకటి నశించేది, ఒకటి అభివృద్ధిచెందేది అనీ, ఈ రెండిటి మధ్యా జరిగే పోరాటం వల్లనే అభివృద్ధి జరుగుతుందని గతి తార్కిక భౌతికవాదం చెబుతుంది. ఈ ప్రధానమైన గతితార్కిక సూత్రాలను మానవ సమాజానికి అన్వయించి మార్క్స్ సమాజ పరిణామ క్రమాన్ని వివరించాడు. చారిత్రక భౌతికవాద దృక్పథాన్ని ప్రపంచానికి అందించాడు.

మార్క్స్ ప్రకృతిని గురించీ, సమాజాన్ని గురించీ తీవ్రంగా ఆలోచించింది ఒక మహత్తర కార్యసాధనకు. మార్క్స్‌కు ముందు ప్రకృతినీ, సమాజాన్నీ పరిశీలించి ఆలోచించి సిద్ధాంతాలు చేసిన తత్వవేత్తలంతా సృష్టి రహస్యాలను అర్థం చేసుకోవటమనే పేరుతోనో, ఆనాటి సామాజిక పరిస్థితులను సమర్ధించటానికో ఆ పని చేశారు. కానీ మార్క్స్ ప్రకృతినీ సమాజాన్నీ పరిశీలించింది, యింకొక ప్రయోజనాన్ని ఆశించి. ఆ ప్రయోజనమేమిటో ఆయన చాలా స్పష్టంగా చెప్పారు. "ప్రపంచాన్ని తత్వవేత్తలు రకరకాలుగా వ్యాఖ్యానించారు. కానీ అసలు విషయం యేమిటంటే దాన్ని మార్చాలి."

ఇది మార్క్సిజం యొక్క ప్రధాన ప్రయోజనం. అందువల్లనే కుటుంబ వ్యవస్థని మార్చాలనుకున్నపుడు, మార్క్సిజం ఆ కుటుంబ వ్యవస్థ గురించి ఏం చెప్పింది? ఎలాంటి మార్పును కోరింది? అన్న విషయాలను తప్పక తెలుసుకోవాలి.

మార్క్స్, ఏంగెల్స్‌లు "కమ్యూనిస్టుపార్టీ ప్రణాళిక"లోనూ "ఆన్ జర్మన్ ఐడియాలజీ" లోనూ "ఎకనామిక్ అండ్ ఫిలసాఫికల్ మాన్యుస్క్రిప్ట్స్"లోనూ, ఏంగెల్స్ వ్రాసిన "కుటుంబం పుట్టుక" అనే రచనలోనూ, కుటుంబ వ్యవస్థ గురించీ, అందులోని మానవ సంబంధాల గురించీ, కుటుంబంలో స్త్రీ స్థానం గురించీ వివరించారు. విశ్లేషించారు. ముఖ్యంగా ఏంగెల్స్ వ్రాసిన "కుటుంబం పుట్టుక" అన్న రచన కుటుంబ వ్యవస్థను గురించి అనేక విషయాలను తెలియజేసి కుటుంబం పుట్టుక గురించీ, పరిణామం గురించీ మనకున్న అస్పష్టతల్నీ,

అయోమయాల్నీ తొలగిస్తుంది. కుటుంబం గురించి మార్క్సిజం ఆధారంగా మనం ఒక అవగాహనకు రాగలుగుతాం.

"ఆన్ జర్మన్ ఐడియాలజీ" అనే పుస్తకంలో మార్క్స్ బానిస సమాజపు మొదటి దశను గురించి చెబుతూ, కుటుంబంలోని శ్రమవిభజనను చర్చించారు. "అనేక వైరుధ్యాలు నిండి ఉన్న శ్రమవిభజన కుటుంబంలోని సహజ శ్రమ విభజనపై, సమాజం ఒకదానికొకటి వ్యతిరేకంగా ఉన్న విడివిడి కుటుంబాలుగా విడిపోవడంపై ఆధారపడి ఉంది. దీనితో పంపకం అనేది మొదలయింది. నిజానికి అసమాన పంపకం జరిగింది. దానితో సంపద పుట్టింది. దీని కేంద్ర స్థానమూ మొదటి రూపమూ కుటుంబంలోనే ఉంది. కుటుంబంలో భార్యాపిల్లలూ భర్తకు బానిసలుగా ఉన్నారు."

"కుటుంబంలో పైకి కనిపించకుండా వున్న బానిసత్వమే మొదటి సంపద. ఇది చాలా ప్రాథమిక దశ అయినప్పటికీ ఆధునిక ఆర్థిక శాస్త్రవేత్తలు చెప్పే సిద్ధాంతానికి బాగా సరిపోతోంది. "ఇతరుల శ్రమశక్తిని నిర్దేశించే అధికారం" కుటుంబంలో యేర్పడిందన్న మాట. శ్రమ విభజన, వ్యక్తిగత ఆస్తి, అన్నవి దాదాపు ఒకే రకమైన భావాన్ని తెలియజేస్తాయి. శ్రమ విభజన పనిని తెలియజేస్తుంది. వ్యక్తిగత ఆస్తి ఆ పని యొక్క ఫలితాన్ని తెలియజేస్తుంది. ఈ విధంగా రెండింటి సారాంశం ఒకటే అవుతున్నది."

"ఈ దశలో శ్రమ విభజన చాలా ప్రాథమిక స్థాయిలో వుంది. కుటుంబంలో సహజ శ్రమవిభజన యేర్పడటం నిశ్చయమవుతోంది. సాంఘిక నిర్మాణం కుటుంబాన్ని పెంచటం వరకే పరిమితమయింది. పితృస్వామిక కుటుంబాల అధిపతులూ, వారి కింద ఆ తెగలోని ప్రజలూ, చివరకు బానిసలు. కుటుంబంలోని బానిసత్వం క్రమంగా అభివృద్ధి చెందింది." మార్క్స్ అభిప్రాయాలను యింకా స్పష్టం చేస్తూ బలపరుస్తూ ఏంగెల్స్ కుటుంబం, వ్యక్తిగత ఆస్తి, రాజ్యాల పుట్టుక అనే రచన చేశారు. అందులో ఏంగెల్స్ వ్యక్తం చేసిన అభిప్రాయాల ప్రకారం స్త్రీ పురుషులు సమానంగా ఉన్న ఆదిమ సమాజం నుంచి స్త్రీపై పెత్తనం చేసేదశకు పురుషుడు ఎలా వచ్చాడో, ఈ రోజు మనం పూర్తి వివరాలతో, ఒక Scientific formula లాగా చెప్పలేంగానీ ఆ మార్పు ఏ కారణాలవల్ల ఏ క్రమంలో జరిగిందీ మనం చెప్పగలుగుతాం.

స్త్రీ పురుషుల మధ్య జరిగిన మొదటి శ్రమ విభజనా, మోనోగమీ వివాహపద్ధతీ, స్వంత ఆస్తి ఏర్పడటం వీటి మూలంగా స్త్రీలు కుటుంబంలో సమాజంలో బానిసలుగా మారారు. ఈ మార్పులన్నీ మానవుడికి పశుపాలనా, వ్యవసాయమూ పరిచయమయ్యాక వచ్చిన మార్పులు. స్త్రీ పురుషుల మధ్య జరిగిన శ్రమ విభజన వల్ల స్త్రీ యింటికి మాత్రమే పరిమితమై పోయింది. పురుషుడు పశుపాలన, వ్యవసాయం వంటి ఉత్పత్తి విషయాలను చూస్తుంటే స్త్రీ పిల్లలను కని వారి పెంపకం చూస్తూ యింట్లో పని చేసేదిగా మిగిలింది.



అనంతమైన ప్రకృతి తన రహస్యాలను ఛేదించి జ్ఞానాన్ని సంపాదించుకోమని పిలుస్తుంటే పురుషుడు ఆ పిలుపు నందుకుని బయలుదేరాడు. తన పంచేంద్రియాలనూ స్వేచ్ఛగా వినియోగించి ప్రకృతిని పరిశోధించి జీవితాన్ని అభివృద్ధి చేసుకోసాగాడు. ఆ ప్రకృతి పిలుపు పిల్లల ఏడుపులలో, అంట్ల గిన్నెల చప్పుళ్ళలో, ఊపిరాడని పొగలో స్త్రీలకు వినిపించే అవకాశం లేకుండా పోయింది. పురుషుడు కొత్తకొత్త ఉత్పత్తి విధానాలలోకి వెళుతుంటే దాని కనుగుణంగా యింటిలో తన పాత్రను మలుచుకోవటం తప్ప స్త్రీలకు ఉత్పత్తిలో సూటి సంబంధం లేకుండా పోయింది.

"సమాజంలో మానవ మనుగడ సాగటానికి, మానవ జాతి అభివృద్ధి చెందటానికి ఉత్పత్తీ, సంతానోత్పత్తీ రెండూ అవసరం. ఉత్పత్తి ఎంత ముఖ్యమైనదో సంతానోత్పత్తి కూడా అంత ముఖ్యమైనదే. ఉత్పత్తి విషయాలలో పెత్తనం, పట్టు సంపాదించిన పురుషుడు సంతానోత్పత్తిపై కూడా తన ఆధిపత్యాన్ని స్థాపించుకున్నాడు. తన ఆస్తి తన పిల్లలకే చెందేటట్లు చూడటం కోసం మోనోగమీ వివాహాన్నీ, స్త్రీలకు గృహ నిర్బంధాన్నీ యేర్పరిచాడు. సంతానోత్పత్తిలో స్త్రీల యిష్టానిష్టాలకూ, స్వేచ్ఛకూ అవకాశం లేకుండా చేశాడు. ఆదిమ సమాజంలో పిల్లల తల్లిగా స్త్రీకి గౌరవ ప్రదమైన స్థానం ఉండేది. పిల్లలను తల్లి ద్వారా కాకుండా తండ్రి ద్వారా ఎప్పుడైతే గుర్తించటం మొదలు పెట్టారో అప్పుడే స్త్రీ స్థానం పతనమైంది. తల్లి హక్కుపోవటం అనేది మానవ సమాజంలో ఈనాటి వరకూ జరిగిన మార్పులలో చాలా పెద్దమార్పు. తల్లి హక్కులను రద్దుచేయటం అనేది ప్రపంచం మొత్తంలో స్త్రీల ఓటమి. ఆ ఓటమితో స్త్రీ అన్ని రంగాలలో వెనకబడి పోయింది. పురుషుల కోరికలకు బానిసగా అతనికి పిల్లల్నికనే యంత్రంగా మారిపోయింది. అప్పటి నుండీ యిప్పటి వరకూ స్త్రీల స్థితి ఇదే. "మోనోగమీ స్త్రీలను పురుషుల అధికారం కిందకు నెడుతూ రంగంలోకి వచ్చింది. స్త్రీ పురుషుల మధ్య పూర్వపు యుగాలలో ఎరుగని పోరాటాలను తెచ్చి పెట్టింది. 1846లో మార్క్స్ నేను కలిసి ఒక వ్యాసంలో యిలా రాశాం. చరిత్రలో మొదటి శ్రమ విభజన పిల్లల పెంపకం కోసం స్త్రీ పురుషుల మధ్య జరిగింది. ఈ రోజు దానికి నేను యింకా కొంత కలుపుతున్నాను. చరిత్రలో కనపడిన మొదటి వర్గ వ్యతిరేకతా, మోనోగమీ వివాహాల వల్ల స్త్రీ పురుషుల మధ్య శత్రుత్వం పెరగటం ఒకే కాలంలో జరిగాయి. మొదటి వర్గ పీడనా, స్త్రీలపై పురుషులు పీడనా ఒకే కాలంలో సంభవించాయి?" ఆనాటి నుండి యీనాటి వరకూ పైపై మార్పులు ఎన్ని వచ్చినా అసలు సారాంశం స్త్రీ గృహ బానిస.

"కుటుంబంలో భర్త బూర్జువా, భార్య కార్మికురాలు"గానే ఉన్నది అని ఏంగెల్స్ 'కుటుంబం – వ్యక్తిగత ఆస్తి రాజ్యాల పుట్టుకలో' చెప్పాడు.

కమ్యూనిస్టు మానిఫెస్టోలో మార్క్స్, ఏంగెల్స్‌లు పెట్టుబడిదారీ సమాజంలోని కుటుంబాలను గురించి చెప్పారు. కమ్యూనిజం కుటుంబాలను రద్దు చేస్తుందని స్త్రీలను

సమాజపరం చేస్తుందని ప్రచారం చేసే కమ్యూనిస్టు వ్యతిరేకులకు సమాధానం చెబుతూ బూర్జువా సమాజంలో కుటుంబం యొక్క నిజస్వరూపాన్ని వివరించి కుటుంబం అంటే మనకున్న భ్రమలను పోగొట్టారు.

"ప్రస్తుత కుటుంబం, బూర్జువా కుటుంబం, ఏ పునాదులపై నిలబడింది? పెట్టుబడిపై సొంత లాభంపై కుటుంబం పూర్తిగా అభివృద్ధి చెందిన రూపంలో బూర్జువాలలోనే వున్నది. ఈ బూర్జువా కుటుంబానికి రెండోవైపున కార్మికులకు కుటుంబం అన్నది లేకపోవటం. బహిరంగ వ్యభిచారం అనే విషయాలున్నాయి. ఈ రెండవవైపు అదృశ్యం కాగానే బూర్జువా కుటుంబం అదృశ్యమవుతుంది. పెట్టుబడి లేకుండా పోయినపుడు పై రెండూ అదృశ్యమవుతాయి.

"మేం పిల్లలపై తల్లిదండ్రుల దోపిడీని ఆపాలంటున్నామనా మీ ఆరోపణ. ఐతే ఆ నేరం మేం చేశాం."

"బూర్జువాలందరూ కమ్యూనిస్టులు స్త్రీలను సమాజపరం చేస్తున్నారని గోలపెడతారు. బూర్జువా తన భార్యను సంతానోత్పత్తి చేసే సాధనంగా చూస్తున్నాడు. కమ్యూనిజంలో ఉత్పత్తి సాధనాలన్నీ సమాజపరం చేయబడతాయని వినగానే సహజంగానే సంతానోత్పత్తి సాధనంగా తాను చూస్తున్న స్త్రీలు కూడా సమాజపరం ఔతారనే ఆలోచనకు వస్తున్నాడు. స్త్రీలు సంతానోత్పత్తి సాధనాలుగా వుండే స్థితి పోతుందనే కనీసపు సందేహం కూడా అతనికి రావటంలేదు. కమ్యూనిస్టులు వ్యభిచారాన్ని ప్రవేశపెట్టి ప్రోత్సహిస్తారని బూర్జువాలు నటించే భయం కంటే వింతైన విషయం యింకోటి ఉండదు. వ్యభిచారాన్ని కమ్యూనిస్టులు ప్రవేశపెట్టాల్సిన అవసరం లేదు. మనకు తెలియనంత కాలం నుంచీ వ్యభిచారం సమాజంలో వుంది. కార్మికుల భార్యలనూ, కుమార్తెలనూ తాము వాడుకోవటంతో సంతృప్తిపడని బూర్జువాలు వ్యభిచారంలో, ఒకరి భార్యల నొకరు పొందటంలో ఆనందాన్ని పొందుతారు. బూర్జువా వివాహం నిజానికి వ్యభిచారమే గనుక ఈ వ్యభిచారాన్ని దాచిపెట్టకుండా చట్టబద్ధం చేసినందుకు కమ్యూనిస్టులను నిందిస్తారేమో! ఈ ఉత్పత్తి విధానం రద్దు కావటంతో దాని వలన పుట్టిన వ్యభిచారం, బహిరంగంగా, రహస్యంగా సాగే వ్యభిచారం రద్దవుతుందనేది చాలా స్పష్టంగానే వుంది" అంటారు మార్క్స్, ఏంగెల్సులు కమ్యూనిస్టు మానిఫెస్టోలో.

అంటే సామాజిక ఉత్పత్తి విధానం కుటుంబ వ్యవస్థ ఒకదానిపై ఒకటి ఆధారపడి వున్నాయన్నమాట. మార్క్స్, ఏంగెల్స్‌ల అభిప్రాయాల ప్రకారం చారిత్రకంగా కుటుంబం సమాజంలో శ్రమ విభజనను ఏర్పరిచింది. కుటుంబ వ్యవస్థ సామాజిక వ్యవస్థను తెలియజేస్తుంది. కుటుంబం పుట్టుకలో ఏంగెల్స్ యిలా రాశారు. "భౌతికవాదం ప్రకారం చరిత్రలో చివరి నిర్ణయాత్మకమైన విషయం మానవుల ఉత్పత్తి, సంతానోత్పత్తి. ఇది రెండు రకాల స్వభావాన్ని కలిగి వుంది. మొదటిది జీవితావసరాల ఉత్పత్తి – ఆహారం, బట్టలు,



యిల్లు, ఉత్పత్తికి అవసరమైన పనిముట్లు మొదలైనవి. ఇక రెండవది మానవజాతి యొక్క ఉత్పత్తి, సంతానోత్పత్తి. ఒక ప్రత్యేక చారిత్రక పరిస్థితిలో ఒక ప్రత్యేక దేశంలో ప్రజలు ఏ సాంఘిక నిర్మాణంలో జీవించారనేది ఈ రెండురకాల ఉత్పత్తిపై ఆధారపడి వుంది. ఒకవైపు శ్రమ అభివద్ధి ఏ దశలో వుందనే దానిపై, రెండవ వైపు కుటుంబం ఏ దశలో వుందనే దానిపై ఆధారపడి వుంటుంది."

కనుక ఒక సామాజిక నిర్మాణంపై ఉత్పత్తి ఎంత ప్రభావం కలిగి వుంటుందో సంతానోత్పత్తి కూడా అంత ప్రభావాన్నీ కలిగి వుంటుందని మనం అర్థం చేసుకోవచ్చు. ఐతే దీనిని అర్థం చేసుకోవటానికి మార్క్సిజాన్ని అంగీకరించేవారు కూడా ఎందుకు నిరాకరిస్తున్నారు?

## 3

ఈనాడు మనం సామాజిక ఆర్థిక అసమానతల గురించి చైతన్యంతో వున్నాము. ఈ ఆర్థిక అసమానతలను నాశనం చేసి సమాజాన్ని మార్చాలని ఉత్సాహపడుతున్నాం. సమాజం మారుతుందని నమ్ముతున్నాం. ఈ సమాజాన్ని సమూలంగా నిర్మూలించాలని ఆరాటపడుతున్నాం. అలాంటి మనం కూడా 'ఈ కుటుంబ వ్యవస్థ మారుతుంది'అంటే నమ్మలేకపోతున్నాం. ఈ కుటుంబాలను మార్చాలి అంటే భయపడుతున్నాం. ఈ కుటుంబ వ్యవస్థను నిర్మూలిస్తే ఏముంటుంది మనకు అని భయపడుతున్నాం. ఈ కుటుంబంలో స్త్రీల స్థితి మారాలీ, సమాజంలో స్త్రీకి స్వేచ్ఛ కావాలీ అనగానే అనేక రకాల అనుమానాలకు లోనవుతున్నాం. అంటే ఈ కుటుంబ వ్యవస్థ మన రక్తంలోకి బాగా యింకిపోయిందన్న మాట. మన రక్తాన్ని పూర్తిగా మార్చాలంటే ఎంత భయంగా, దిగులుగా వుంటామో కుటుంబ వ్యవస్థని మార్చాలన్నా అంత భయంగా, దిగులుగా వుంటున్నాం. అలా వుండటానికి ప్రధాన కారణం మన కుటుంబ వ్యవస్థలోని లోపాల గురించీ బలహీనతల గురించీ మనకు పూర్తిగా తెలియకపోవటం. సమాజానికీ, కుటుంబానికీ, సామాజిక ఉత్పత్తి విధానానికీ కుటుంబ వ్యవస్థకువున్న సంబంధం స్పష్టంగా తెలియకపోవటం, కుటుంబంలో స్త్రీల అణచివేతలో వున్న క్రూరత్వం మనకు అలవాటై పోవటం. మన దేశంలో స్త్రీలు ఎలా అణచబడుతున్నారో మనకు తెలుసుగానీ మనం దానికి అలవాటైపోయాం. ఆ అణచివేతను సహజంగా స్వీకరిస్తున్నాం. అరిస్టాటిల్‌కి బానిసత్వం నిరపాయకరంగా కనిపించినట్లే, పురుషులకు స్త్రీల పరిస్థితిలోని భయంకరత్వం అర్థం కావటంలేదు. ఆ భయంకరత్వం అర్థమైతేగాని స్త్రీల సమస్యలను అర్థం చేసుకోలేం.

భూస్వామ్య సమాజంలో పెట్టుబడిదారీ సమాజంలో స్త్రీ బానిసగానే వుంది. ఆ చారిత్రక దశలను గురించి కొంత తెలుసుకోవటం అవసరం. భూస్వామ్య సమాజంలో స్త్రీ అనేక నిషేధాల మాటున వుంది. ఈ సమాజంలో స్త్రీ, తండ్రి, భర్త, కుమారుల అండన

వారి అదుపాజ్ఞలలో వుండాలి. పతివ్రతగా వుండాలి. భర్త ఎటువంటి వాడైనా అతనికి సేవచేసి తరించాలి. భర్తకు సేవ చెయ్యటమూ, అతనికి పుత్ర సంతానాన్ని కని పున్నామ నరకం నుంచి తప్పించటమూ భార్యవిధులు. భర్త చనిపోయిన స్త్రీ జీవచ్ఛవంలా బతకాలి. లేదా భర్తతో పాటు సహగమనం చేసి చచ్చిపోవాలి. పుట్టిన దగ్గరి నుంచీ చనిపోయే వరకూ తన స్వంత అభిప్రాయమంటూ ఒక్కటి కూడా యేర్పరచుకునే అవకాశం లేదు. స్త్రీ ఎట్లా వుండాలో మనుధర్మ శాస్త్రాల్లోనూ, పురాణాలలోనూ రాసి వాటిని విపరీతంగా ప్రచారం చేసి ప్రజల రక్తంలోకి ఎక్కించటంవల్ల, స్త్రీకి తానొక మనిషి నన్న స్పృహ కూడా పోయింది. సమాజం తనకు నిర్ణయించిన విధులను నెరవేర్చటమే లక్ష్యంగా బతికింది.

ఈ భూస్వామ్య సమాజం పారిశ్రామిక విప్లవం వల్ల కదిలిపోయింది. ప్రపంచంలో పెట్టుబడిదారీ సమాజాలు ఏర్పడ్డాయి. పరిశ్రమల స్థాపనతో అనేక కుటుంబాలు గ్రామాల నించి పట్టణాలకూ, పారిశ్రామిక కేంద్రాలకూ తరలాయి. స్త్రీ పురుషులు శ్రమనమ్ముకొని జీవించటం ప్రారంభమయ్యింది. ఈ సమయంలోనే స్త్రీ విద్య గురించి చర్చ మొదలయింది. పట్టణాలలో బతకటానికీ, ఫ్యాక్టరీలలో పని చెయ్యటానికి, తెలివి తేటలు గలిగిన కొంత చదువుకున్న స్త్రీలు అవసరం. ఈ పెట్టుబడిదారీ సమాజంలో ఎటువంటి భార్యనూ, తల్లినీ పురుషుడు కోరుకుంటాడో అటువంటి భార్యకూ, తల్లికీ చదువు అవసరం. ప్రతి సమాజంలోనూ తల్లిగా, భార్యగా స్త్రీ నిర్వహించాల్సిన పాత్రకూ, ఉత్పత్తి విధానానికి సంబంధం ఉంటుంది. ఉత్పత్తి విధానం కుటుంబంలో స్త్రీ పాత్రను స్త్రీ బాధ్యతలనూ నిర్ణయిస్తుందన్న మాట. పెట్టుబడిదారీ సమాజంలో సామాజిక జీవితానికీ వ్యక్తిగత జీవితానికి ఎడం ఎక్కువవుతుంది. దానితో కుటుంబంలో స్త్రీకి అదనపు భారం పడుతుంది. భార్యగా, తల్లిగా ఆమె బాధ్యతలు యింకా ఎక్కువవుతాయి. భూస్వామ్య సమాజంలోనూ అంతకుముందు దశలోనూ గృహమే ఉత్పత్తికి కేంద్రంగా ఉండేది. ఇంటికి కావల్సిన ఉత్పత్తి ఇంట్లోనన్నా జరిగేది, కనీసం ఇంటితో సంబంధమన్నా ఉండేది. పరిశ్రమలు అభివృద్ధి చెందటంతో ఇల్లు ఉత్పత్తికి కేంద్రం కాకుండా పోయింది. ఉత్పత్తిరంగంలో వచ్చిన ఈ మార్పు కుటుంబ వ్యవస్థలో కూడా వూహించనటువంటి మార్పుల్ని తెచ్చి పెట్టింది. స్త్రీకి స్త్రీత్వం పెరిగింది. పురుషుడిని ప్రపంచపు క్రూరత్వాన్నించి కాసేపయినా తప్పించాల్సిన బాధ్యత స్త్రీపై పడింది.

పల్లెల నుండి శ్రమ నమ్ముకోవటానికి పారిశ్రామిక కేంద్రాలకు తరలిన పురుషులకు అక్కడ వాతావరణం కొత్త, బంధువులూ, స్నేహితులూ వుండరు. ఉన్నా అన్ని విషయాలలో పోటీవల్ల ఒకరికొకరు సహాయపడటం తగ్గిపోతుంది. మొత్తం ప్రపంచమంతా ఒకటీ, తానొక్కడే ఒకటీ అనుకుంటాడు. మొత్తం ప్రపంచంతో యుద్ధం చేసినట్లు అలసిపోతాడు. ఇంటికిరాగానే భార్య ఆ అలసటను పోగొట్టాలనీ, తన అనుభవాలను విని ఓదార్చి సేద



తీర్చాలనీ అనుకుంటాడు. తన ఆవేశాన్నంతా యింట్లో అణుచుకోవాల్సిన అవసరం వుండదు. స్వేచ్ఛగా వుంటాడు. పురుషుడి ఉద్రేకాన్ని అదుపులో పెట్టేపని అదనంగా స్త్రీలపైబడి క్రమంగా యిదే స్త్రీల ప్రధానమైన బాధ్యత అయికూర్చుంది. ఈ బాధ్యత సక్రమంగా నిర్వహించటానికి స్త్రీకి చదువుకావాలి ఫ్రెంచి విప్లవ నిర్మాతా, ప్రపంచ ప్రఖ్యాత తత్త్వవేత్తలలో ఒకడూ అయిన రూసో స్త్రీ విద్యను గురించి ఏమన్నాడో చూస్తే పెట్టుబడిదారి సమాజం స్త్రీ నుంచి ఏమాశిస్తుందో మనకు అర్థమవుతుంది. "స్త్రీల చదువంతా తప్పనిసరిగా పురుషులను అనుసరించి వుండాలి. పురుషులను ఆనంద పెట్టటానికీ, వారికి ఉపయోగ పడటానికీ వారి నుండి ప్రేమ, గౌరవాలు పొందటానికీ, వారికి చిన్నతనంలో చదువు నేర్పటానికీ, పెద్దయ్యాక వారి అవసరాలు తీర్చటానికి, వారి జీవితం తియ్యగా సాగటానికి స్త్రీలకు చదువు కావాలి. అన్ని కాలాలలోనూ స్త్రీ బాధ్యతలివే. వారు చిన్నతనం నుంచీ వాటిని నేర్చుకోవాలి." స్త్రీలకు చదువెందుకూ అంటే మంచి తల్లులుగా, మంచి భార్యలుగా మారటానికి. అదీ స్త్రీల చదువువల్ల ప్రయోజనం! మరి పురుషులు మంచి భర్తలుగా, తండ్రులుగా వుండటానికే చదువుకుంటున్నారా? కాదు. వాళ్ళు చదువుకుని ప్రకృతినీ, ప్రపంచాన్నీ జయించాలి. మానవ సమాజాన్ని నిర్మించాలి. కొత్తకొత్త విషయాలు కనుక్కోవాలి. వారు గొప్ప పనులు చేయటంలో సహకరించటానికే స్త్రీలు చదువుకోవాలి. ఈ రకంగా పెట్టుబడిదారీ సమాజం స్త్రీలకు చదువుకునే హక్కు యిచ్చిందన్నమాట.

ఐతే జ్ఞాన సంపాదనలోకి ఒకసారి ప్రవేశించాక స్త్రీలు క్రమంగా కుటుంబంలో, సమాజంలో తమకున్న స్థానాన్ని అర్థం చేసుకుంటున్నారు. తమ అణచివేతకు వ్యతిరేకంగా కొన్ని పోరాటాలు చేశారు. తమ స్థితిని అర్థం చేసుకోవటంలో స్త్రీలకు మార్క్సిజం ఎంతో తోడ్పడింది. స్త్రీ విముక్తి ఉద్యమాలూ, స్త్రీలకు సంబంధించిన సంస్కరణోద్యమాలూ వచ్చాయి. స్త్రీల చైతన్యం క్రమంగా పెరుగుతోంది. మొత్తం సమాజాన్ని మార్చే కార్యక్రమంలో స్త్రీ భాగస్వామి ఔతున్నది. ఈ దశలో స్త్రీల సమస్యలను లోతుగా అధ్యయనం చేసి అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

ఈనాటి కుటుంబ వ్యవస్థలో స్త్రీలు ఎటువంటి స్థితిలో వుంటున్నారో అర్థం చేసుకో గలిగినప్పుడే ఆ స్థితిని మార్చుకో గలుగుతాం. ఈనాడు సామాజిక చైతన్యం, సోషలిస్టు చైతన్యం గలిగిన వారిలో చాలామంది, స్త్రీల శ్రమ దోపిడీని బాగానే గుర్తించారు. వ్యవసాయ కూలీలుగా, ఫ్యాక్టరీ కార్మికులుగా కారు చౌకగా తమ శ్రమను అమ్ముకుంటున్న స్త్రీ కార్మికుల స్థితిని వారు సరిగానే అర్థం చేసుకుంటున్నారు. స్త్రీలను ఆ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలలోకి సమీకరించటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఐతే స్త్రీ సమస్యలు అవి మాత్రమే కాదు. ఆర్థిక దోపిడీకేగాక పురుషాధిపత్యానికి గూడా స్త్రీ బలవుతున్నదనే విషయం చాలామంది పట్టించుకోవడం లేదు. చాలామందికి అది అర్థం కావటంలేదు. కొందరికి

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/kbook.php?id=286